



సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సృజన, ఎస్‌పి కృష్ణకాంత్, జెసి నారపురెడ్డి మౌర్య తదితరులు

సిఎం సారూ.. కష్టాలు కనరా..

- జిల్లాలో ప్రాజెక్టులకు పడని అడుగులు - రేపు జిల్లాలో సిఎం పర్యటన

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు అడు గులు ఇటుకంతైనా పడటం లేదు. దీంతో కరవు, వలసలు ఆగడం లేదు. దానికి తోడు జిల్లాలో సమ స్యలు కూడా తీవ్ర స్థాయిలో ఉన్నాయి. మంగళ వా రంలో క్రిష్ణగిరి మండలం లక్కసాగరం లో 77 చెరు వులకు నీళ్లు వదిలేందుకు సిఎం వైఎస్. జగన్‌మో హన్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ నేపథ్యం లో ఈ సారైనా జిల్లా వాసుల కష్టాల వైపు చూస్తారేమో అని జిల్లా వాసులు ఆశతో ఎదురుచూస్తున్నారు..

గతి లేని గుండ్రేవుల

కర్నూలు, కడప జిల్లాలకు మేలు కలిగిలే రూపొందించిన గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన చర్యలేవీ ఇప్పటి వరకూ మొదలు కాలేదు. కర్నూలు జిల్లా సుంకేసుల దగ్గర తుంగభద్ర నదిపై 1.20 టిఎంసిల సామర్థ్యంతో 1865లో అప్పటి పాలకులు సుంకేసుల జలాశయాన్ని నిర్మించారు. ఈ బ్యారేజీకి అనుసంధానంగా కర్నూలు-కడప (కెసి) కాలువ నిర్మిం చారు. జల రవాణా కోసం నిర్మించిన కాలువను స్వాతంత్ర్యం అనంతరం సాగునీటి కాలువగా మార్చారు. కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యూనల్ 31.90 టిఎంసిల నీటి వాటాను కేటాయించింది. దీని పరిధిలో కర్నూలు, కడప జిల్లాలో 2.65 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. సుంకేసుల సామర్థ్యం తక్కువ కావడంతో తుంగభద్రకు వరదవస్తేనే కాలువకు సాగునీరు అందుతోంది. ఈ సమస్యను అధిగమిం చేందుకు సాగునీటి నిపుణులు, విశ్రాంత ఇంజనీర్ సుబ్బరా యుడు సుంకేసుల రిజర్వాయర్ ఎగువన గుండ్రేవుల జలాశయం నిర్మాణానికి రూపకల్పన చేశారు. కర్నూలు జిల్లాలోని సి.బెళగల్, నందవరం, తెలంగాణలోని రాజోలి ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టును నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. గుండ్రేవుల జలాశయం నిర్మాణం జరిగితే 20 టిఎంసిలు నిల్వ చేయనున్నారు. వరద లేని సమయంలోనూ ఈ నీటిని వాడుకోవచ్చు. గుండ్రేవు లకు సంబంధించి గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా శ్రద్ధ పెట్టడం లేదు. వైసిపి ప్రభుత్వం వచ్చాకా ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ గుండ్రేవులకు నిధులు కేటాయించక పోవడంతో జిల్లా ప్రజల ఆశలు అడిఆశలయ్యాయి.

ఉత్తిపోతలుగానే వేదవతి ఎత్తిపోతలు

కరవుకు నిలయమైన ఆలూరు ప్రాంతంలో పొలాలు పచ్చబడాలన్న ఉద్దేశంతో వేదవతి నది పరిధిలో నిర్మించిన ఎత్తిపోతలు ఉత్తిపోతలుగా మారాయి. వేదవతి నది పరిధి లో అమృతాపురం, జె.హొసళ్లి , సిద్ధాపురం వద్ద మూడు ఎత్తిపోతల పథకాలు నిర్మిం చారు. 2008 లో మంత్రి మారె ప్ప హయాంలో వీటిని చేపట్టారు. నిర్వహణలో లోపాలు అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో పథకాలు ఏడాదికే నిరుపయోగంగా మారాయి. పథకం ప్రారంభంలో వేసిన గొట్టాలు దెబ్బతిన్నాయి. ఒక్కో ఎత్తిపోతల కింద 500 నుంచి 600 ఎకరాల ఆయకట్టు ఉంది. మరమ్మతులకు నిధులు వెచ్చించి పునరుద్ధరిస్తే తామే వాటిని కొనసాగించు కుంటామని రైతులు వేడుకుంటున్నా పట్టించుకొనేవారు కరువయ్యారు.

వలస నివారణ చర్యలు శూన్యం

ఏళ్లు గడుస్తున్నా జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వలస వెతలు తప్పడం లేదు. ఉన్న ఊర్లో ఉపాధి లేకపోవడంతో పొట్ట చేతపట్టుకుని ఇతర పట్టణాలకు, నగరాలకు తరలిపో తున్నారు. కోసిగి, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, హొళగుంద, ఆలూరు, కోడుమూరు మండలాల నుంచి ఈ ఏడాది కూడా వలసలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ, బెంగళూరు, గుంటూరు, ముంబైలకు తరలివెళ్లారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 40వేల మందికి పైగా వలస వెళ్లారు. వలస నివారణకు చర్యలు చేపట్టే అంశాన్ని ఇప్పటి వరకూ ఏ బడ్జెట్‌లో ప్రస్తావించలేదు.

వసతులు లేని కొత్త డివిజన్...

జిల్లా విభజన తరువాత పత్తికొండ రెవెన్యూ డివిజన్ కొత్తగా ఏర్పడింది. ఈ ప్రాంతంలోని రెవెన్యూ పరమైన సమ స్యలన్నీ పరిష్కారం అవుతాయని ఈ ప్రాంత రైతులు, ప్రజలు ఎన్నో కలలుగన్నారు. డివిజన్ ఏర్పాటై ఏడాది పూర్త యింది. నేటికీ సమస్యలు పరిష్కారం కాలేదు. ఆర్‌డిఒ కార్యాలయానికి సొంత భవనం నిర్మించేందుకు అవసరమైన నిధులు కూడా సమకూరలేదు. తహశీల్దారు కార్యాలయం లోనే రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేసి అక్కడి తహశీల్దారు కార్యాలయాన్ని వందేళ్ల నాటి పాత భవనంలోకి మార్చారు. 2022 ఏప్రిల్ 4న ఆదోని డివిజన్ నుంచి విడిపోయి కొత్తగా ఏర్పాటైన పత్తికొండ డివిజన్లో పత్తికొండ నియోజకవర్గంలోని నాలుగు, ఆలూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలతో కొత్తగా పత్తికొండ డివిజన్ ఏర్పడింది.

సిఎం పర్యటనను విజయవంతం చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి క్రిష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ నుండి 77 చెరువులకు నీరు అందించే పథకాన్ని ప్రారంభించనున్న సందర్భంగా ఏర్పాట్లలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆదివారం కృష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ వద్ద ఎస్‌పి కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యలతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముందుగా హెలిప్యాడ్‌లో జరుగుతున్న పనులను పరిశీలిస్తూ పెండింగ్ లో ఉన్న హెలిప్యాడ్ పనులు ఈరోజు లోపు పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి వేదిక స్థలం వరుకు బ్యారికేడింగ్ పనులు సరిగా చేయించాలన్నారు. అదే విధంగా పెండింగులో ఉన్న రోడ్ లెవెలింగ్ ప్యాచింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. వేదిక వద్ద గ్రీన్ రూమ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పంప్ హౌజ్ భవనాన్ని ఆకట్టుకునే రీతిలో డెకరేషన్ చేయాలని ఇన్‌ఛార్జి ఐసిడిఎస్ పిడిని అదేశించారు. పైలాన్ ప్రారంభించే ప్రదేశంలో పెండింగులో ఉన్న పనులను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సంబంధిత పనుల గురించి సమాచారం ఇస్తూ ఉండాలని జిల్లా పరిషత్ సిఇఒను అదేశించారు. అదే విధంగా రోడ్డు మార్గంలో ఇరువైపులా తొలగించిన పిచ్చి మొక్కలను తీసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిపిఒ అదేశించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్అండ్ బి ఎస్ఇ నాగరాజు, పంచాయతీ రాజ్ ఎస్ఇ సుబ్రమణ్యం, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, డిపిఒ నాగరాజు నాయుడు, ఇంఛార్జి ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రతే లక్ష్యం

- ఆర్‌టిసి బస్సులలో ప్రయాణించాలి - ప్రజాశక్తితో ప్రజా రవాణా అధికారి టేకి.వెంకటరామం

ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చడమే ప్రధాన లక్ష్యమని కర్నూలు ప్రజా రవాణా అధికారి టేకి వెంకట రామం అన్నారు. "మానవుడు ప్రస్తుతం కం ప్యూటర్ యుగంలో ఉన్నందున త్వరగా గమ్య స్థానాలకు చేరాలనే తపన తప్ప సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలనే ఆలోచన లేదు. ప్రస్తుత ఆధునిక యుగంలో మానవుడు తన మేధాశక్తితో తనకు అనుకూలమైన పద్ధతిలో యంత్రాలను కనుగొని వాటి ద్వారా అతివేగంగా తొందరగా చేరాలనే తపన, ఆరాటం చాలామందిలో ఉంది. ఈ క్రమ ంలో ప్రజా రవాణా అయినటువంటి ఆర్టీసీ బ స్సులను కాకుండా ఆటోలను, టాక్సీలను ఆశ్రయిస్తూ తొందరగా గమ్యాన్ని చేరుకోవాలని ఆలోచనతో వెళుతున్న సందర్భంలో అనేకమంది ప్రమాదాలకు గురి అయి తనువులను చాలిస్తున్నారు. సుశిక్షితులైన డ్రైవర్ల ద్వారా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తమ గమ్యస్థానాలకు చేరాలని కోరుకుంటున్నా" అని ఆయన తెలిపారు. ఆయన ప్రజాశక్తితో ముఖాముఖిగా మాట్లాడారు...

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూల్ రీజియన్ లో ఎన్ని డిపోలు ఉన్నాయి?

ఆర్ఎం : కర్నూలు రీజియన్‌లో 5 డిపోలు ఉన్నాయి. అందులో ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ, కర్నూలు వన్, కర్నూలు టు డిపోలో ఉన్నాయి.

మొత్తం ఎన్ని బస్సులు ఉన్నాయి? ఏఏ బస్సులు ఎన్ని తిరుగుతున్నాయి?

ఆర్ఎం : మొత్తము 379 బస్సులు ప్రతిరోజూ తిరుగుతున్నాయిల. అందులో 312 ఆర్‌టిసి, 67 అద్దె బస్సులు ఉన్నాయి. వీటితోపాటు అదనంగా 30 బస్సులు స్పేర్‌లు ఉంటాయి. ప్రధానంగా వీటిలో ఇంద్ర 11, సూపర్ లగ్జరీ 74, అల్ట్రా డీలక్స్ 23, ఎక్స్ప్రెస్ 88, పల్లె వెలుగు 149, విద్యార్థి బస్సులు 27, అద్దె బస్సులు 67, నైట్ రైడర్లు రెండు బస్సులు తిరుగుతున్నాయి. 15 సంవత్సరాలు పూర్తి అయిన బస్సులను స్క్రాప్‌కు పంపడం జరుగుతుంది.

ఉద్యోగ, కార్మికులు ఎంతమంది పనిచేస్తున్నారు?

ఆర్ఎం : జిల్లా మొత్తం 1748 మంది పనిచేస్తున్నారు. అందులో ఆఫీసర్లు పదిమంది, సూపర్వైజర్లు 121, డ్రైవర్లు 799, కండక్టర్లు 480, మెకానిక్‌లు(గ్యారేజ్ స్టాఫ్) 338 ఉన్నారు.

బస్టాండ్‌లలో ఎంతమంది స్వీపర్లు పనిచేస్తున్నారు?

ఆర్ఎం : బస్టాండ్లలో 33 మంది ఔట్ సోర్సింగ్ స్వీపర్లు పనిచేస్తున్నారు.

బస్టాండ్లలో ఎన్ని షాపులు ఉన్నాయి? వాటి ద్వారా ఎంత ఆదాయం వస్తుంది?



ప్రజా రవాణా అధికారి టేకి.వెంకటరామం

ఆర్ఎం : బస్టాండ్లలో 473 షాపులు ఉన్నాయి. వాటి ద్వారా నెలకు రూ.69 లక్షల ఆదాయము వస్తుంది.

కెఎంపిఎల్ ఎంత వస్తుంది? నిర్వహణ ఖర్చు ఎంత వస్తుంది?

ఆర్ఎం : 5.06 కెఎంపిఎల్ వస్తుంది. నిర్వహణ ఖర్చు రూ.120 కోట్లు కేటాయించగా అందు నిర్వహణ కోసం రూ.38 కోట్లు ఖర్చు చేసాం. 5 నెలల్లో రూ.20 లక్షలు వచ్చింది. టు డిపో గేటు వద్ద డ్రైనేజీ మరమ్మతులు, బస్టాండ్ లోపల పార్కింగ్ డ్రైనేజీ మరమ్మతులు, బస్ స్టాప్ వద్ద డ్రైనేజీ మరమ్మతుల పనుల కోసం రూ.25 లక్షల, సెల్లార్ షాప్‌లో నుండి కల్లూరు రోడ్డు వరకు డ్రైనేజీ మరమ్మతులకు 24 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. త్వరలో ఆ పనులు ప్రారంభిస్తాం.

రాజ్ విహార్ బస్టాండ్ మరమ్మతులకు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్ఎం : ఇటీవల కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్, పర్యావరణ అధికారులు కలిసి రాజ్ విహార్ బస్టాండ్ పరిశీలించారు. పచ్చదనం, పరిశుభ్రత, కాలుష్యం విభాగం నుండి నిధులు ఖర్చు చేసి లోపల తారు రోడ్డు వేయనున్నారు.

కార్గో ద్వారా గత సంవత్సరం ఎంత ఆదాయం వచ్చింది?

ఆర్ఎం : గత సంవత్సరం కార్గో ద్వారా 98 కోట్ల 68 లక్షల ఆదాయం వచ్చింది. 2023 ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు 2 కోట్ల 41 లక్షల ఆదాయం వచ్చింది.

2022-23 సంవత్సరం ఆదాయం ఎంత వచ్చింది?

ఆర్ఎం : 2022-23 సంవత్సరం ఆదాయం 98.68లక్షలు రూపాయలు. నష్టం 21 కోట్ల 82 లక్షలు రూపాయలు.

ప్రయాణికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

ఆర్ఎం : ప్రయాణికుల సౌకర్యార్థం సెక్యూరిటీని పెంచాం. 24 గంటలు ఆన్లైన్ సౌకర్యం కల్పిస్తూ తిరుపతి దర్శనం కోసం ఆగస్టు 15 నుండి రోజుకు రాష్ట్ర మొత్తం వెయ్యి టికెట్లు ఇస్తున్నాం. అలాగే శ్రీశైలంలో కూడా శీఘ్ర దర్శనం సౌకర్యం కల్పిస్తున్నాం. నాన్ ఎసి స్లీపర్ బస్సులు స్టార్ లైనర్ బస్సులు మూడు, మంత్రాలయం టు బెంగళూరుకు రెండు ఆదోని నుండి బీహెచ్‌ఈఎల్ హైదరాబాదుకు ఒకటి అద్దె బస్సులను ఏర్పాటు చేశాం.

ఆటోలను బస్ స్టేషన్ లోకి అనుమతించడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్ఎం : సెక్యూరిటీ గార్డులు లేరు. ప్రమాదాలు నివారణలో భాగంగా తరచూ ట్రాఫిక్ పోలీసుల సహకారంతో రాంగ్ రూట్లో వచ్చినటువంటి ఆటోలకు, టూవీలర్లకు జరిమానాలు విధిస్తున్నాం.



క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలివ్వాలి

అప్పుల నుండి విముక్తి చేయండి - 4వ రోజు కొనసాగిన నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

స్వచ్ఛఆంధ్ర ప్రదేశ్ క్లాప్ డ్రైవర్లు 4వ రోజు పోరాటం సిఐటియు నగర నాయకులు కుమార్ అధ్యక్షతన కొనసాగింది. పున్నమి గెస్ట్ హౌస్ వెనకాల క్లాప్ ఆటోలు నిలబడు స్థలం నుండి క్లాప్ డ్రైవర్లం దరూ సీతారామనగర్, కొత్త బస్టాండ్ యూకాన్ షాపింగ్ కాంప్లెక్స్ మీదుగా ర్యాలీగా వచ్చి సుందరయ్య సర్కిల్ ముందు ధర్నా చేశారు. ఈ



ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ క్లాప్ ఆటో డ్రైవర్లు

కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు, సిఐటియు ఓల్డ్ సిటీ ప్రధాన కార్యదర్శి మారెళ్ల రామాంజనేయులు (విజయ్) మాట్లాడారు. కష్టపడిపని చేస్తున్నట్లు వంటి క్లాప్ డ్రైవర్లకు 3 నెలల నుండి 9 నెలల వరకు ఇవ్వవలసి ఉండగా ఒక జీతం ఇచ్చి రెడ్డి ఏజెన్సీ వారు క్లాప్ డ్రైవర్ల అప్పుదారులను మేల్కొల్పారని తెలిపారు. పెండింగు జీతాలు పూర్తి ఇవ్వకుండా కార్మికుల కుటుంబాల జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. రెడ్డి ఏజెన్సీ వారు పెండింగ్ జీతాలు ఇవ్వక పోగా అలాగే ప్రభుత్వంతో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం డ్రైవర్లకు రూ.18,500 ఇఎస్ఐ, పిఎఫ్, వీక్లీఆఫ్‌లు పని భద్రత కల్పించాలన్నారు. ఉన్నవాటిని అమలు చేయకుండా 2 సంవత్సర కాలం నుండి క్లాప్ డ్రైవర్ల జీవితంలో కట్ చేస్తున్నారు. వారి అకౌంట్లలో వేయడం లేదని తెలిపారు. కార్మికులకు వీక్లీ ఆఫ్ అగ్రిమెంటులో ఇవ్వాలని, ఉన్న ప్రభుత్వ సంస్థల లోనే అమలు చేయక పోవడం బాధాకరమన్నారు. అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని వీటి కోసం ఉద్యమిస్తున్న కార్మికులపై రెడ్డి ఏజెన్సీ వారు పెండింగ్ జీతాలు అగ్రిమెంట్ అమలు చేయకపోగా పనిచేయాలని వేధిస్తున్నారు. మా కడుపులుకొట్టి వైసిపి ప్రభుత్వ పెద్దలు వారు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పొట్టలు నింపుకుంటున్నారు. క్లాప్ ఆటో కార్మికులకు జీతాలు ఇప్పించకుండ వారి కుటుంబాలను ఉపవాసం ఉంచడం, వైసీపీ ప్రభుత్వానికి, మునిసిపల్ అధికారులకు మానవత్వం లేదని నిరూపించుకున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వ పెద్దలు, మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని క్లాప్ డ్రైవర్స్ కార్మికుల పెండింగ్ జీతాలు ఇప్పించి వారి కుటుంబాలు ఆకలి బాధతో అలమటించకుండా ఆదుకోవాలని లేదా ఈ నెల19 లోగా సమస్యలు పరిష్కారం కాకపోతే 20 తేది నుండి క్లాప్ ఆటోలు బంద్ చేసి సమ్మె చేస్తారని హెచ్చరించారు.



మెడిపల్స్ బ్లడ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌కాన్

మెడిపల్స్ బ్లడ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలో ఈద్గా సమీపంలో హర్షత్ ఆర్కేడ్‌లో ఆధ్యా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మెడిపల్స్ బ్లడ్ సెంటర్‌ను ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, హఫీజ్‌ఖాన్, నగర మేయర్ బివై.రామయ్య, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ ఎస్‌వి విజయ మనోహరి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డిలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు ఒక వ్యక్తి రక్తదానం చేయడంతో ఇద్దరి ప్రాణాలు కాపాడవచ్చుని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు రక్తదానం చేద్దాం అపాయంలో ఉన్న వారి ప్రాణాలు కాపాడుదామని పిలుపునిచ్చారు. అనంతరం బ్లడ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ సూర్య సేనారెడ్డి, డాక్టర్ కావ్య మేఘన, సి.జగన్ లు మాట్లాడుతూ రక్తహీనతతో జరుగుతున్న మరణాలను తగ్గించే విధంగా తమ బ్లడ్ సెంటర్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. తమబ్లడ్ సెంటర్ అత్యాధునిక సాంకేతికతతో, వస తులతో నిర్వహిస్తున్నా మన్నారు. కర్నూలు నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచు కోవాలన్నారు. బ్లడ్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా పలువురు రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు ముఖ్య అతిథులు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఆద్య హెల్త్ ఎడ్యుకేషన్ సొసైటీ ట్రెజరర్ మల్లికార్జున, వైసిపి నాయకులు తెర్నేకల్ సురేందర్ రెడ్డి, మెడిపల్స్ బ్లడ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

150 వినాయక విగ్రహాలకు విరాళం

ఒక్కో విగ్రహానికి రూ.7500

టిడిపి కర్నూలు ఇన్‌ఛార్జి టిజి భరత్ వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : కర్నూలు నగర ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహించుకోవాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి టిజి.భరత్ అన్నారు. మౌర్యఇన్‌లోని ఆయన కార్యాలయంలో నగరంలోని 150 ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకున్న నిర్వాహ కులకు టిజి.భరత్ విరాళాల చెక్కులు అందజేశారు. టిజిబి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక్కో విగ్రహానికి రూ.7500 చొప్పున అందించారు. టిజి.భరత్ మాట్లాడుతూ టిజిబి యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నగరంలో ఏర్పాటు చేసుకుంటున్న వినాయక విగ్రహాలకు నా వంతు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా విరాళాలు ఇచ్చినట్లు చెప్పారు. వినాయకుడి మండపాల నిర్వాహకులు తమ ను ఇంకా సంప్రదిస్తున్నారన్నారు. టిజిబి యూత్ తరుపున అవసరమైన సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలని కోరారు.

కోట్ల బడ్జెట్ కోటీశ్వరులకేనా ?

మేమెంతో మాకంత ఇవ్వాల్సిందే : కెవిపిఎస్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



దళిత రక్షణ యాత్రలో మాట్లాడుతున్న ఎండి.ఆనంద్‌బాబు

ప్రతి సంవత్సరం రాష్ట్ర అభివృద్ధి కోసం కేటాయించే కోట్ల బడ్జెట్‌ను కూటికి లేనోళ్ల కోసం కాకుండా.. కోటీశ్వరులకు ఇంకెన్నాళ్లు దోచిపెడతారని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఆనంద్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ విమర్శించారు. ఆదివారం కర్నూలు పట్టణంలోని ముజఫర్ నగర్‌లో కెవిపిఎస్ కర్నూలు న్యూసిటీ కమిటీ ఆధ్వర్యంలో దళిత రక్షణ యాత్రలో భాగంగా పాదయాత్రను నిర్వహించారు. కెవిపిఎస్ నగర నాయకులు రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన వీధి సభలను ఉద్దేశించి ఎండి.ఆనంద్‌బాబు, పిఎస్.రాధాకృష్ణ, నగర కార్యదర్శి ఎం.భాస్కర్, మాజీ నగర కార్యదర్శి ఆర్.నరసింహులు, నగర సహాయ కార్యదర్శి చిన్న ఆనంద్, సిఐటియు నాయకులు సుధాకరప్ప మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అట్టడుగు వర్గాలకు ప్రత్యేక హక్కులను కల్పించి సమాజంలో వారినీ సమానమైన స్థాయికి తీసుకురావాల్సిన రాజ్యాంగపు బాధ్యతను సంపూర్ణంగా విస్మరించాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి రాష్ట్రం ఉండగానే కెవిపిఎస్‌గా నిర్వహించిన మహోత్తర పోరాటం ఫలితంగా సాధించిన ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టం ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదన్నారు. చట్టం వచ్చి పది సంవత్సరాలు పూర్తయినా.. బడ్జెట్లో దళితుల జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయింపుల్లోనూ కేటాయించిన డబ్బులు దళితుల ప్రత్యక్ష ప్రయోజ నాలకు ఖర్చుపెట్టడంలోనూ పాలకులు విఫలమ య్యారన్నారు. ఆర్థిక అసమానతల కారణంగానే నేటికి దళితులపై అంటరానితనం కొనసాగుతోందని, దళిత వాడలు సమస్యలకు నిలయాలుగా ఉంటున్నా యన్నారు. అధికార ప్రతిపక్షాలు ఇప్పటికైనా దళితులసమస్యలపై దృష్టి సారించాలనే లక్ష్యంతో దళిత రక్షణయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 29న విజయవాడలో జరిగే మహాధర్నా ద్వారా దళితుల ప్రతిఘటనా శక్తిని చూపే విధంగా వందలాదిమంది హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. కెవిపిఎస్ నగర ఉపాధ్యక్షులు చిన్న రోశయ్య, ముజాఫర్ నగర్ వార్డు అధ్యక్షులు సువార్తమ్మ, కార్యదర్శి ప్రసాద్, నాయకులు దావీదు, సురేష్, రామలింగం, నారాయణ, కృష్ణ, ముని, దానమ్మ, ఓబులమ్మ పాల్గొన్నారు.

వినాయక చవితి సందడి మొదలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

వినాయక చవితి పండుగ సందడి మొదలైంది. నగర్ ప్రజలే కాక నగర చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నగరానికి వచ్చి వినాయక విగ్రహాలు పూజాసామాగ్రి కొనేందుకు తరలి రావడంతో ప్రధాన కూడళ్ళు సందడి సందడిగా మారాయి. ప్రధానంగా రైతు బజారులో పెద్ద మార్కెట్ పూల బజార్, మద్దూర్‌నగర్ తదితర ప్రాంతాల్లో చిన్న విగ్రహాలు రూ.50 విగ్రహాల నుండి రూ.1500 విగ్రహాల వరకు బండ్లపై పెట్టి అమ్ముతున్నారు. వీటికి తోడుగా పూజాసామాగ్రి కూడా రూ.150 కి అమ్ముతున్నారు. గరిక, ఉమ్మెత్త కాయలు, చెరుకుగడలు, వెలగకాయలు, అరటి బోధలు కూడా అమ్ముతున్నారు. నగరంలో వీధులలో విగ్రహాలను ప్రతిష్టించేందుకు మండపాలను సుందరంగా అలంకరించి తీర్చిదిద్దుతున్నారు. వినాయక విగ్రహాలు 6 నుండి 15 అడుగుల వరకు తయారు చేస్తారు. వీటిని సైజులు వివిధ ఆకృతులను బట్టి రూ.10 నుండి రూ.50 వేల వరకు పెట్టి విగ్రహాలను కొని తీసుకొని వెళుతుంటారు. నంద్యాల చెక్‌పోస్టు పాత శ్రీనివాస థియేటర్ సంతోష్ నగర్ తదితర ప్రాంతాల్లో విగ్రహాల తయారీ కేంద్రాలు




సిద్ధమైన గణనాథులు

ఉన్నాయి. నగరంలో పది ప్రాంతాల్లో విగ్రహ విక్రయ కేంద్రాలు ఉన్నాయి. నగరంలో వెయ్యికి పైగా విగ్రహాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. వినాయక విగ్రహాల మంటపాల వద్ద పూజలు నిర్వహించేందుకు పూజారులకు మంచి గిరాకీ ఉంటుంది. విగ్రహాలను ప్రతిష్టించి తొమ్మిది రోజులు (నవరాత్రులు) పూజల నిర్వహించి అనంతరం కెసి కెనాల్‌లో, తుంగభద్రలో చెరువులలో విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. కొందరు విగ్రహాలు పెట్టిన మూడోరోజు నుంచి కొన్ని విగ్రహాలను నిమజ్జనం చేస్తుంటారు.

వినాయకుని విగ్రహాలను మట్టితో తయారు చేసినవి ప్రతిష్టించి పూజలు చేయాలని కొన్ని అభ్యుదయ సంఘాలు, ప్రకృతి, పర్యావరణ ప్రేమికులు ప్రచారం చేశారు. మట్టితో తయారు చేసి ఉచితంగా పంపిణీ చేసినవి మాత్రమే మట్టివి తీసుకెళ్లారు. కాని పెద్దవిగ్రహాలు పెట్టాలనుకున్న వాళ్లు మాత్రం ప్లాస్టప్‌ప్యారిస్, కెమికల్స్‌తో తయారు చేసినవే ఎక్కువగా కొని ప్రతిష్టించినట్లు సమాచారం.

వ్యాపారాలు లేవు : పద్మావతి పెద్ద మార్కెట్ కర్నూలు



టిజి.వెంకటేష్ మట్టి విగ్రహాలను ఉచితంగా నగరంలో పంపిణీ చేస్తు న్నారని తెలిసింది. దీనితో పదేళ్లుగా వినాయక విగ్రహాలను అమ్ముకునే మాలాంటి చిన్నవ్యాపారులకు గిరాకీ తగ్గింది. విగ్రహాలు వంద నుండి రూ 1500 వరకు అమ్ముతుంటాం. పూజా సామాగ్రి రూ.150 చెప్పి వంద అమ్ముతాం. పూజకు కావలసిన సామాగ్రి మొక్కజొన్న కంకి, నారింజ, వెలగ, దానిమ్మ, లతోపాటు పత్తెర కలిపి అమ్ముతాం.



ర్యాలీలో అగ్రభాగాన మేయర్ , కమిషనర్

నగర పరిశుభ్రత అందరి బాధ్యత

నగరంలో స్వచ్ఛత హీసేవా ర్యాలీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నగర మేయర్ బివై.రామయ్య, కమిషనర్ ఎ.భార్గవ్ తేజ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని చెత్త రహిత దేశంగా తీర్చిదిద్దాలానే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛాత హీ సేవా' కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగర పాలక సంస్థ అధ్వర్యంలో కొండారెడ్డి బురుజు, వినాయక ఘాట్ ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. కొండారెడ్డి బురుజు వద్దనున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మేయర్, ఎమ్మెల్యే కొండారెడ్డి బురుజు ప్రాంతాన్ని శుభ్రం చేశారు. మేయర్ మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛ సర్వేక్షణ్, తడి చెత్త పొడి చెత్త వేరు లాంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రతలో గత రెండున్నరేళ్లలో ప్రజల సహకారంతో చాలా వరకు మెరుగుపరిచామన్నారు. పరిశుభ్రత నగరాల్లో కర్నూలు నగరాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలబెట్టడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

వ్యక్తిత్వ వికాసానికి అద్దంపట్టే 'నా జీవన ప్రస్థానం- ఆత్మకథ '

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్



వ్యక్తిత్వ వికాసానికి అద్దంపట్టి నేటి తరానికి స్ఫూర్తినిచ్చేరచన నా జీవన ప్రస్థానం-ఆత్మకథ అని సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ అన్నారు. సాహితీస్రవంతి జిల్లాకమిటీ ఆద్వర్యంలో డా.సుభాన్ రాసిన పుస్తకావిష్కరణ సభ ఆదివారం ఉదయం లలితకళాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. సభాధ్యక్షులుగా ఎంపి. బసవరాజు వ్యవహరించిన ఈ సభలో పుస్తకావిష్కరణ పత్తి ఓబులయ్య చేశారు. పుస్తక సమీక్షను కవి ఆవుల చక్రపాణి యాదవ్ చేశారు. అతిథులుగా హైకోర్ట్ రిజిస్ట్రార్ వై.క్రిష్ణవర్ధన రెడ్డి, ప్రముఖకంటివైద్యులు డాక్టర్ జయప్రకాష్, అన్నమయ్య జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి డి. జాకీర్ హుసేన్, కర్నూలు మెడికల్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్ రావు, నటులు గుర్రపుసాల అం కయ్య, కర్నూలు జిల్లా రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షులు వివి. రమ ణారెడ్డి, కర్నూలుజిల్లా కళాకారులు సేవా కేంద్రం అధ్యక్షులు హనుమంతరావు చౌదరి, స్టేట్ ఛీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాసులు రిటైర్డ్ తహశీల్దార్లు, సయ్యద్ రోషన్ అలి, అజయ్ కుమార్ కవులు ఎస్‌డివి అజీజ్, చౌశా, ప్రముఖ నవలారచయిత డి.పార్వతయ్య తదితరులు సుభాన్‌ను ఘనంగా సత్కరించారు



శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి, వైసిపి నేతలు

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

ప్రజాశక్తి -పెద్దకడబూరు

మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి పెద్దకడబూరు మండలంలో ఆదివారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కల్లుకుంట గ్రామంలో తాగునీటి పైప్ లైన్‌కు సర్పంచ్ ఇస్మాయిల్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు, రవిచంద్ర రెడ్డి, రఘురాం,శివారెడ్డి, గజేంద్ర రెడ్డి,దొడ్డి మేకల సర్పంచ్ చంద్రశేఖర్,జాము మూకయ్యలతో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముచ్చిగిరి గ్రామంలో జలజీవన్ మిషన్ కింద ఓహెచ్ఆర్ ట్యాంక్‌ను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్, జాము మూకయ్య గ్రామ సర్పంచ్ హనుమంతు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిలాఫలకమును ఆవిష్కరించారు. అలాగే నాడు– నేడు ద్వారా నిర్మించిన అంగన్వాడి కేంద్రమును ఎంపీపీ శ్రీవిద్య, జడ్పిటిసి జాము రాజేశ్వరి,ఐసిడిఎస్ సూపర్వైజర్లు వీర గోవిందమ్మ,విజయ్ కుమారి ఆధ్వర్యంలో రిబ్బన్ కటింగ్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. నౌలేకల్ గ్రామంలో వైయస్సార్ హెల్త్ క్లినిక్‌ను గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ గౌడ్,కాంట్రాక్టర్ వెంకటేష్, వైద్యాధికారిణి శాంతి జ్యోతి,ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలనాగరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి వైసిపితోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వీరేంద్ర గౌడ్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి,మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి జాము రాజేశ్వరి,ఎంపీపీ శ్రీవిద్య, రఘురాం,రవిచంద్ర రెడ్డి,గజేంద్ర రెడ్డి,శివ రెడ్డి,దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్, జాము మూకయ్య, కల్లుకుంట సర్పంచ్ ఇస్మాయిల్,వైస్ ఎంపీపీ ఇర్ఫాన్ దేశాయ్, సత్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా చంద్రయ్య

ప్రజాశక్తి - ఆదోని



జిల్లా బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా డి చంద్రయ్య ఎన్నికపై మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కల్లుపోతుల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆదోనిలోని అంబేద్కర్ భవన్‌లో చంద్రయ్యను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఆదోని నుండి చంద్రయ్య జిల్లాకు ఎన్నుకోవడం గొప్ప విషయమన్నారు. ఎక్కడ చిన్న సమస్య వచ్చినా దగ్గరుండి సమస్యలను పరిష్కరించి దళితులకు న్యాయం చేస్తూ ముందుకు వెళ్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలారి ఆంజనేయులు, రాయలసీమ అధ్యక్షుడు నర్సప్ప, కర్నూలు జిల్లా అధ్యక్షుడు జై భీమ్ సాయిరామ్, డివిజన్ అధ్యక్షుడు బసాపురం ఎల్లప్ప, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు మధుబాబు, కేశవ మాస్టర్ నరేష్, కుమార్ నీలకంఠ, నాగార్జున, కృష్ణ రామాంజనేయులు, అంజనే, వీరేష్, రాజు, బసాపురం, కృష్ణ, వినోద్, మూర్తి, కాంతు, శీను పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం



కార్యకర్తను పరామార్శిస్తున్న పాలకుర్తి తిక్కారెడ్డి

తెలుగుదేశం పార్టీ కార్యకర్త వట్టేప్ప గారి దేవన్నను టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ఆ పార్టీ మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామితో కలిసి వరామర్శించారు. ఆదివారం బిసి సెల్ జనరల్ సెక్రటరీ వట్టేప్ప గారి నరసింహ తండ్రి అయిన దేవన్నకు ఉన్నట్టుండి ఒక్కసారిగా సుగర్ లెవల్ తగ్గడంతో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న నేపథ్యంలో ఆరోగ్య విషయంపై ఆరా తీశారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. ఈ సందర్భంలో నాయకులు వట్టేప్ప గారి చిన్న సుంకప్ప, నరసింహ ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.

జగన్‌కు మహిళా శక్తిని చూపించండి

- టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

సిఎం జగన్ మోహన్ రెడ్డికి మహిళా శక్తి అంటే ఏంటో చూపిం చాలని టిడిపి మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఆదివారం టిటిడి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పాలకుర్తి తిక్కారెడ్డి అధ్వర్యంలో స్థానిక రాఘవేంద్రసర్కిల్‌లో చేపట్టిన రీలే నిరహార దీక్షలో తెలుగు మహిళలు మేము సైతం అంటూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేయలేక, ప్రజలలోకి పోవడానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతకావడం లేదని అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందనే కక్షతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. మహిళలు సైతం చంద్రబాబుకు మద్దతుగా బయటికి వచ్చి దీక్షలు చేస్తూంటే కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డి ఇంటికి వెళ్ళడం ఖాయమన్నారు. టిడిపి నియోజకవర్గ పరిశీలకురాలు శివబాల మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా.. ఎమ్మెల్యేగా తిక్కారెడ్డిని గెలిపించాలని కోరారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినా మంత్రాలయం నియోజకవర్గానికి తిక్కారెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. పార్టీలో వర్గ విభేదాలను వీడాలని అన్నారు. ఈసారి ఎమ్మెల్యేగా తిక్కారెడ్డి గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం చంద్రబాబు విడుదల కోసం సంతకాలు సేకరణ చేశారు.ఈ దీక్షకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, కురువ సాధికార రాష్ట్ర నాయకులు నాగరాజు,జయ రాముడు, యల్లప్ప, బానుప్రకాష్ సంఘీభావం తెలియజేశారు. దీక్షలో.. టిడిపి ఇన్‌చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి సతీమణి పాలకుర్తి వెంకటేశ్వరమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పాలకుర్తి కల్పనమ్మ, రాష్ట్ర నాయకురాలు నరవ శశిరేఖ, మాలపల్లి రాగవేణమ్మ, తెలుగు మహిళ జిల్లా కార్యదర్శి నాడిగేని నరసమ్మ, రూతమ్మ, శంకుతలమ్మ, లక్ష్మి, చావిడి రామలక్ష్మి, మాధవరం కావ్య, మాధవరం నిర్మలమ్మ, బెళగల్ సర్పంచ్ పద్మమ్మ, దుద్ది సర్పంచ్ వరలక్ష్మి, చిన్న భూంపల్లి గోవిందమ్మ, ఈరేశమ్మ, పెద్ద భూంపల్లి లక్ష్మి, నాగలక్ష్మి, కోల్మ్ మేన్ పేట మంగమ్మ ఉన్నారు. అన్ని గ్రామాలు మహిళలు దీక్షలో కుర్చున్నావారు. వీరికి మద్దతుగా తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు బాపురం సుదీర్ రెడ్డి, బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నత్ రెడ్డి, అశోక రెడ్డి, చావిడి వెంకటేష్, విజయ రామిరెడ్డి,చిన్న భూంపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు, యస్‌సి సెల్ నాయకులు మారేప్ప, యోబు,తెలుగు యువత కోసిగి మండలం అధ్యక్షులు నాడిగేని మహదేవ్,చిలకలడోణ హనుమంతు,సూగురు నాగేష్, రాగన్న, వట్టేప్ప గారి నరసింహులు, మేకల నరసింహులు,పెద్ద భూంపల్లి జనార్ధన్,బెళగల్ ప్రభాకర్ రెడ్డి,సిద్దప్ప గౌడ్, రామయ్య,ఉసేని, తిరుమలేష్, శివ, బానుప్రకాష్,ఐ టిడిపి సల్మాన్ రాజు, చిదానంద, హనుమంతు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



నిరాహారదీక్షలో మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి

పిచ్చోడి చేతిలో రాష్ట్రం : కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి

ఆలూరు : రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి అన్నట్టు ఉందని మాజీ కేంద్రసహాయ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆలూరు లో కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో హోళగుంద మండల కార్యదర్శి తిప్పయ్య అధ్యక్షతన టిడిపి నాయకులు, కార్యకర్తలు చేపట్టిన సామూహిక నిరాహారదీక్షకు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సంఘీభావ తెలిపారు. ఈసందర్భంగా కోట్ల మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు నారాయణ, ఆదాం, శేషగిరి, జిల్లా నాయకులు భాస్కర్, నాగరాజు, కొమ్ము రామంజి, మండల కన్వీనర్లు అశోక్ యాదవ్, టిడిపి సినియర్ నాయకులు పీరన్న, సుళావాయి రాఘవేంద్ర, సర్పంచి సుధాకర్, మల్లికార్జున, మంజు నాథ్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, నబిరసూల్ తదితరులు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు :** చంద్రబాబుపై అక్రమంగా కేసు నమోదు చేశారని, ప్రజలు అండగా నిలిచారని టిడిపి మహిళా నాయకురాలు గోనెగండ్ల సర్పంచ్ హైమావతి పేర్కొన్నారు. చంద్రబాబుకు తోడుగా అనే నినాదంతో స్థానిక సోమప్ప సర్కిల్లో కండవాలను కప్పుకొని రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. **ఆదోని :** చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టు నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా స్వచ్ఛందంగా నిరసన వ్యక్తం చేస్తూ జనం అండగా ఉన్నారని, బాబు చరిష్మా తగ్గలేదని మాజీ ఎమ్మెల్యే ఆదోని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడి అరెస్టుకు నిరసనగా టిడిపి ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కె మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ అబ్జర్వర్ గాజుల ఆదెన్న ఆధ్వర్యంలో ఆదోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్ష శిబిరంలో వాల్మీకి సోదరులు క్లస్టర్ అంజి, రాష్ట్ర తెలుగు రైతు జనరల్ సెక్రటరీ అయ్యన్న, ఎక్స్ ఎంపిటీసీ నాగరాజ్, ఉరుకుందు, యూనిట్ మెంబర్ మల్లికార్జున, నాగేంద్ర, గోపాల్, కేశప్ప, శ్రీరాములు, నారాయణ కూర్చున్నారు. మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ఆధారాలులేని కేసులు పెట్టి అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని విమర్శించారు. అనంతరం రిలే దీక్ష శిబిరానికి మద్దతుగా మున్సిపల్ రోడ్‌లో మోకాళ్ళతో నిలిచి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, నాయకులు బుద్ధారెడ్డి వాల్మీకి వెంకటేష్, బసాపురం రామస్వామి, తిమ్మప్ప చాగి మల్లికార్జునరెడ్డి అమర్ మధిర వీరేష్, బసవ , రాజు, కుమారి,విరుపా పురం స్వామినాథ, రామకష్ణ , మల్లికార్జున, శ్రీనివాస్ ఆచారి ఉన్నారు. గడ్డం ఫక్రుద్దీన్ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, సేసిరెడ్డి,చాంద్,బాబునాయుడు, మా బాష ఉన్నారు.



ఆలూరు నిరాహారదీక్షలో మాట్లాడుతున్న కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు సరికావు : సిఐటియు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఆశా వర్కర్లపై రాజకీయ అధికారుల వేధింపులు సహించేది లేదని సిఐటియు డివిజనల్ బి రాముడు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు బి శివలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్లో ఆశా వర్కర్ల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీ చాలని జీతాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు సేవలందిస్తున్నారని, ఆశ వర్కర్లకు రాజకీయ, అధికారుల వేధింపులు నానాటికి పెరుగుతున్నాయన్నారు. సబ్ సెంటర్‌లో నుండి పీహెచ్సీల వరకు అధికారులు సెలవులు ఇవ్వకుండా వేధిస్తున్నారని, పై ఉద్యోగులు చేసే పనుల్లోనూ ఆశ వర్కర్‌తో చేయడానికి ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధం లేని పనులు చేయించడం, రూములు క్లీన్ చేయాలని, వాటర్ తీసుకురావాలని జాబ్ చార్ట్‌కు వ్యతిరేకంగా పనులు చేస్తున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఆరోగ్యం సరిగ్గా లేనందువల్ల 15 రోజుల వేతనం కోతపెట్టారని ఆశ వర్కర్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోగా పని భారం పెంచారన్నారు. ప్రభుత్వ వ్యవహారాల తీరు మారకపోతే డిమాండ్ల సాధనకు ఆశ వర్కర్లు పోరాటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రంగలక్ష్మి, సుమలత, నరసమ్మ, లక్ష్మీదేవి, షబానా, నాగవేణి, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శివలక్ష్మి

పాత భావాలతో బానిసలుగా మార్చే ప్రయత్నం

- దళిత రక్షణ యాత్రలో కెవిపిఎస్ నాయకులు - 29న మహా ధర్నా

ప్రజాశక్తి - నందవరం

మనువాద సిద్ధాంత పాత భావాలతో దళితులను బానిసలుగా మార్చేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని కెవిపిఎస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కెవిపిఎస్ నిర్వహిస్తున్న దళిత రక్షణ యాత్రలో భాగంగా ఆదివారం నందవరం మండలంలోని మూగతి గ్రామంలో దళిత రక్షణ యాత్ర కార్యక్రమాన్ని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం జండా ఊపి ప్రారంభించారు. అనంతరం కెవిపిఎస్ మండల అధ్యక్షులు మామిడికాయల రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం, జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్‌లు మూగతి, నందవరం, మాచాపురం ,ఇబ్రహీంపురం, కొత్త నది కైరవాడి, నాగలదిన్నె గ్రామాలలో దళత రక్షణ యాత్రను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో మనువాదాన్ని ప్రామాణికంగా తీసుకున్న బిజెపి, రాష్ట్రంలో అహంకార ఆధిపత్యాన్ని ప్రామాణికంగా తీసుకున్న వైసిపి అధికారంలో ఉంటూ, దళితుల, ముస్లింల, గిరిజనుల హక్కులను సంపూర్ణంగా కాలరాస్తున్నాయన్నారు. దళితులను చైతన్యం చేస్తూ ఈనెల 22వ తేదీన నందవరం మండల కేంద్రంలో,సెప్టెంబర్ 29న విజయవాడలో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మహా ధర్నాలో వేలాది మంది పాల్గొని దళితుల సత్తా ఏంటో చాటాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నాగలదిన్నె గ్రామంలో కెవిపిఎస్ నూతన జెండాను జిల్లా అధ్యక్షులు దేవ సహాయం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చర్మకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుమాల ఆంథోని, డప్పు కళాకారుల సంఘం నాయకులు జయరాజు, కాటికాపర్ల సంఘం నాయకులు రాజా రమేష్, చర్మకార వృత్తిదారుల సంఘం మండల నాయకులు మెకానిక్ సుమాల రాజన్న లతోపాటు వివిధ గ్రామాల కెవిపిఎస్ నాయకులు తిమ్మప్ప, చిన్నరాజు, ప్రసాదు, బతకన్న,రాజేష్, జయరాజు మరో 30 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెవిపియాస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం



మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ఒపిఎస్ తప్ప ప్రత్యామ్నాయం వద్దు : యుటిఎఫ్

ప్రజాశక్తి - ఆదోని

పాత పెన్షన్ విధానం పునరుద్దరణ తప్ప ఎలాంటి ప్రత్యామ్నాయం వద్దని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి గాదిలింగప్ప, జిల్లా ఆడిట్ సభ్యులు ఎం మల్లికార్జున అన్నారు. ఆదివారం ఆదోనిలోని యుటీఎఫ్ కార్యాయం వద్ద సమావేశంలో వారు మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం సెంట్రల్ మెమో 57 ప్రకారం సెప్టెంబర్ 2004కు ముందు నోటిఫికేషన్స్ ద్వారా రిక్రూట్ అయ్యే తదుపరి నియమాకమైన ఉద్యోగులకు కూడా పాత పెన్షన్‌ను పునరుద్ధరించక పోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్‌ను రద్దు చేసి ఒసిఎస్‌ను అమలు చేయాలని, లేనిపక్షంలో ఐక్య ఉద్యమాలు తప్ప వేరే మార్గం లేదన్నారు.ఈ సమావేశంలో యుటిఎఫ్ ఆదోని మండలం అధ్యక్షులు వై రామాంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఓ రంగన్న పేర్కొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న వైసీపీ నాయకులు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కోసిగి

అనారోగ్యంతో మృతిచెందిన మండలంలోని ఆర్లబండ గ్రామ వైసిపి కార్యకర్త కురువ అయ్యప్ప (80) కుటుంబ సభ్యులకు వైసిపి నాయకులు ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డిల ఆదేశాల గ్రామ నాయకులు మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించిన వైసిపి నేతలు అనంతరం రూ.5వేల ఆర్థిక సహాయంను మృతుని భార్య యంకమ్మకు అందజేశారు. గౌళ్ళ పరుశురాం, యంపీటీసి తాయమ్మ, హను మప్ప, గాదిరెడ్డి, అదెప్ప, ఆనంద్,అనుమంతు, నర్సప్ప,బుడ్డ, కాశీం,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలోని విజన్ ఐకేర్‌లో సున్ని దావతే ఇస్లామి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఎస్‌డీఐ సభ్యులు హాఫీజ్, గూడూర్ మంజూర్ అహ్మద్, అబ్దుల్ లతీఫ్, ముక్తార్ అహ్మద్, సికందర్ తెలిపారు. సుమారు 100 మందికి పైగా డాక్టర్ జునైద్ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందించామన్నారు. దైవ ప్రవక్త మహమ్మద్ పుట్టిన పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది సున్ని దావతే ఇస్లామి సంస్థ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. కులమతాలకు అతీతంగా అందరు ఈ శిబిరంలో పాల్గొన్నారని సభ్యులు తెలిపారు. ఉచిత క్యాంప్ నిర్వహించిన సున్ని దావతే ఇస్లామి సంస్థ ప్రతినిధులకు వారు అభినందనలు తెలిపారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

ప్రజాశక్తి - కోసిగి రూరల్

ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావం నెలకొనడంతో రైతులు వేసిన పంటలు చేతికందక పంట కోసం పెట్టిన పెట్టుబడి రాక రైతులు పూర్తిగా నష్టపోయారని, కావున పంట నష్టపోయిన ప్రతి రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట నష్టపరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోసిగి మండల కార్యదర్శి వీరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన రైతు సంఘం బృందంతో కలిసి మండలంలోని చిర్తనకల్, దుద్ధి గ్రామాలకు సంబంధించిన రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనావృష్టితో రైతులు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పంట నష్టపోయిన ప్రతి రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని, అదేవిధంగా రైతుల పంట రుణాలను మాఫీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటనష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతూ ఈనెల 25వ తేదీన తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో మండలంలోని రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హనుమయ్య, పరసయ్య, గౌడ్లు మారన్న, లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పంట పొలాలనుపరిశీలన చేస్తున్న రైతు సంఘం బృందం

దేవరగట్టులో పూజలు

ప్రజాశక్తి - హోళగుంద

దేవరగట్టులో భక్తులు పూజలు నిర్వహించారు. ఆదివారం సందర్భంగా కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం భక్తులే కాకుండా కర్ణాటక నుంచి కూడా అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ మాల మల్లేశ్వర లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు మల్లయ్య, మహేష్, స్వాములు మాల మల్లేశ్వరలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దేవరగట్టు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దేవరగట్టు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా హోళగుంద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా బూదురు వీరారెడ్డి జయంతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

దీక్ష, రావూస్ డిగ్రీ కళాశాలలో కీర్తిశేషులు బూదురు వీరారెడ్డి 2వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సీఈవో తిరుమల రెడ్డి వీరారెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించారు.



వీరారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాశాల యజమాన్యం, విద్యార్థులు

అనంతరం వారు మాట్లాడుతూ తమ తండ్రి బూదురు వీరారెడ్డి కడివెళ్ళ గ్రామంలో రైతు కుటుంబ ంలో పుట్టి, అన్ని దానాలు కన్నా విద్యా దానం గొప్పదని ఎంచుకొని ఎందరో పేద విద్యార్థు లకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడానికి, వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం రావుస్ డిగ్రీ కళాశాలను 2012లో స్థాపించారన్నారు. ఆయన ఆశయా లకు అనుగుణంగా రాయలసీమ యూనివర్సిటీ డిగ్రీ కళాశాలలో, క్రమశిక్షణ, చదువుల లోనూ ర్యాంకుల్లోనూ యూనివర్సిటీలో నాలుగవ స్థానాన్ని ఎందరో నిరుద్యోగులందరికీ వివిధ రకాలైన జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇటీవల 12వ తేదీన జరిగిన జాబ్ మేళాలో సుమారు 300 మంది పైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలియచేసారు. తమ తండ్రి గారి బాటలో వారి ఆశయాల కోసం అహర్నిశలు కృషి చేస్తూ కళాశాలను ప్రగతిపథం వైపు నడిపిస్తూ ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ వుంటామని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమములో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

కెజిబివిలో పరిశుభ్రత కరువు

- సిఐటియు, డివైఎఫ్ఐ



ప్రిన్సిపల్ తో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి- దేవనకొండ

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేవని, తాగునీటి ట్యాంకుల నిర్వహణలోపం, అపరిశుభ్రత వలన శనివారం పలువురు విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారని సిఐటియు మండల కార్యదర్శి అశోక్, డివైఎఫ్ఐ మండల నాయకులు నాగేంద్రలు డిమాండ్ చేశారు. ఆదివారం ప్రజా సంఘం నాయకులు స్థానిక కస్తూర్బా పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థినిల ఆరోగ్య వివరాలు అదేవిధంగా పాఠశాలల కస్తూర్బా పాఠశాల పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి సంఘటన పునావృత్తం కాకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అస్వస్థతకు గురైన విద్యార్థినీల పరామర్శ

స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో కలుషిత ఆహారం, నీటితో అస్వస్థతకు గురైన బాలికలను మండల జెడ్పిటిసి కిట్టు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర నాయుడు పాఠశాలను సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందితో మాట్లాడుతూ బాలికల పట్ల బాధ్యతాయుతంగా ఉండి మౌలిక వసతులు కల్పన లో నిర్లక్ష్యం వహించకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిలేటి, మిరపకాయల శ్రీనివాసులు, రమేష్, బాలు పాల్గొన్నారు.



బాలికలతో మాట్లాడుతున్న మహేంద్ర నాయుడు

వ్యకాసం మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఆదోని

సాగు భూములు, సామాజిక న్యాయం, ఉపాధి సాధన కోసం ఈనెల 25, 26, 27 తేదీల్లో బాపట్ల పట్టణంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 22వ మహా సభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నబి రసూల్ కోరారు. ఆదివారం ఆదోనిలోని బుడేకల్ సిపిఐ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల సమావేశం సిపిఐ మండల కార్యదర్శి కల్లుబాయి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నబి రసూల్ మాట్లాడుతూ మహా సభలకు రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్‌తోపాటు రాష్ట్ర నాయకులు బండి వెంకటేశ్వరరావు, చాపర్ సుందర్ లాల్, సి సుబ్రహ్మణ్యం, అలమండ ఆనందరావు, బి కేశవరెడ్డి, ఆర్ వెంకట్రావు, చిలుకూరి వెంకటేశ్వరరావు, చిన్నం పెంచలయ్య పాల్గొంటున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.



మాట్లాడిన నాయకులు

వ్యకాసం జిల్లా మహాసభను జయప్రదం చేయండి : భుపేష్

ఆలూరు : సోమవారం ఆలూరులో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం తాలుకా అధ్యక్షుడు భుపేష్ కోరారు. ఆదివారం ఆలూరులోని సిపిఐ కార్యాలయంలో వ్యకాస ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్న జిల్లాలో గ్రామీణ ప్రజల వ్యవసాయ కూలీలుగా దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనకబడిన కులాలు తదితర పేదలు పనిచేస్తూ పూట గడుపుతున్నారన్నారు. జిల్లాలో వర్షాలు లేక వలసలు వెళ్ళిపోతున్న కూలీలకు ఉపాధి పని కల్పించాలని కమ్యూనిస్టుల పోరాటాలతో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోకి వచ్చిందన్నారు. కూలీలకు 600 రూపాయలకు పెంచాలని పని దినాలు 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేస్తూ జిల్లా మహాసభల్లో అనేక విషయాలు చర్చించి తీర్మానం చేస్తూ భవిషత్ పోరాటాలకు ప్రణాళిక చేయబోతున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవులు శేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, పాల్గొంటరన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఈ. రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి రంగన్న, రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు.





డిఆర్‌ఒకు వినతిపత్రం సమర్పిస్తున్న రైతు సంఘం నాయకులు

సిఎం సారు ఇటు చూసేరా..?

- జిల్లాలో సాగని ప్రాజెక్టులు
- రేపు జిల్లాలో సిఎం పర్యటన

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

నంద్యాల జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు ముందుకు కదలడం లేదు. గత కొన్నేళ్లుగా రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాలోని ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకపోవడంతో ఏ ప్రాజెక్టూ ముందుకు సాగడం లేదు. చాలా ప్రాజెక్టులు శంకుస్థాపనకే పరిమితం అయ్యాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రాజెక్టుల వైపు చూస్తారా? లేదా? అని జిల్లా వాసులు ఆశతో ఎదురుచూస్తున్నారు...

సాగని జొలదరాసి

కోవెలకుంట్ల మండలం జొలదరాసి పైలెట్ ప్రాజెక్టుకు 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూమి పూజ చేసినా ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. భూసేకరణ కూడా జరగలేదు. ఆళ్లగడ్డ, శిరివెళ్ల, చాగలమర్రి, రుద్రవరం మండలాల్లో తెలుగు గంగ లైనింగ్ పనులు ముందుకు సాగడం లేదు.

రాజోలికి పడని అడుగులు

చాగలమర్రి మండలంలో రాజోలి వద్ద నిర్మించనున్న రిజర్వాయర్‌కు అడుగులు పడలేదు. ప్రతి ఏటా కుందూ నది నుంచి వచ్చే వరద నీరు సోమశిలకు చేరి, ఆ తరువాత సముద్రంలో కలిసి వృథా అవుతోంది . దీంతో రాజోలి వద్ద 2.95 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించాలన్న ప్రతిపాదన ఉంది. 2008 డిసెంబరు 24న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశే ఖర్ రెడ్డి రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ తరువాతి ప్రభుత్వాలు పట్టించుకోకపోవ డంతో నీటి వృథా కొనసాగుతోంది. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకా 2.95 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణానికి జీవో ఇచ్చారు. రూ .1,357.10 కోట్లతో చేపట్టే పనులకు జ్యుడీషియల్ ప్రివ్యూ ఆమోదం లభించింది. ఈ పనులకు జలవనరుల శాఖ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. అయినా ఇప్పటి వరకూ పనులు ప్రారంభం కాలేదు.

మారని 'నూతన' పాలన

గతేడాది ఉగాది రోజున రాష్ట్రంలో నూతన జిల్లాలను ప్రకటించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో భాగంగా ఉన్న నంద్యాల కొత్త జిల్లాగా ఏర్పడింది. నూతన జిల్లా ఏర్పడి దాదాపు ఏడాది కావస్తున్నా జిల్లాలో పాలన స్తబ్ధతగా సాగుతోంది. జిల్లా కార్యాలయాలకు కావలసిన మౌలిక సదుపాయాలు ఇంకా పూర్తి స్థాయిలో ప్రభుత్వం కల్పించలేదు. జిల్లాలకు ప్రధాన పరిపాలనా విభాగమైన కలెక్టరేట్‌కు ఆర్ఎఆర్ఎస్‌లోని ల్యాబొరేటరీలో 3 గదులను కేటాయించారు. కలెక్టర్, జెసి, డిఆర్ఒ ఛాంబర్‌లను అక్కడ ఏర్పాటు చేశారు. అవసరమైన మౌలిక వసతులేవీ అక్కడ లేవు. సరిపడా గదులు లేకపోవడంతో డిఆర్ఒ కార్యాలయ సిబ్బంది నంద్యాల ఆర్‌డిఒ కార్యాలయం నుంచి విధులు నిర్వహిస్తున్నారు. అక్కడ కూడా కనీస సదుపాయాలేవీ లేవు. పలు కార్యాలయాల్లో నేటికీ ఇంకా అరకొర సౌకర్యాలే ఉన్నాయి. అనేక జిల్లా ప్రభుత్వ కార్యాలయాల్లో కనీస వసతులు లేవు.

జిఓ 660ను రద్దు చేయాలి

- ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో డిఆర్‌ఒకు వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పంటల బీమాపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ 660ను వెంటనే రద్దు చేయాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్‌లు డిమాండ్ చేశారు. పంటల బీమాను ప్రభుత్వమే అమలు చేయాలని కోరుతూ డిఆర్ఒ పుల్లయ్యను ఆదివారం వారు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 ఖరీఫ్ సీజన్‌లో పంటల బీమా అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలతో బిడ్డింగ్ నిర్వహించిందని తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాలను వాతావరణ బీమా 9 క్లస్టర్లుగా, దిగుబడి ఆధారిత బీమా 7 క్లస్టర్లుగా నిర్ణయించి అమలు చేయనున్నట్లు ఈ నెల 8న జిఓ 660ను ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. తక్షణమే ఆ జీవోను రద్దు చేయాలని కోరారు. ఈ జిఓ రైతులకు నష్టం చేసేదిగా, ఇన్సూరెన్స్ కంపెనీలకు ఉపయోగపడేదిగా ఉందని తెలిపారు. 2020 నుండి 2023 వరకు మూడు సంవత్సరాల పంటల బీమా అమలు అనుభవం పరిశీలిస్తే రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పంటల బీమా అమలు చేసిన 2020-21లో రూ. 1700 కోట్లు, 2021-22లో రూ. 2,900 కోట్లు రైతులకు బీమా రూపంలో ప్రయోజనం కలిగిందని చెప్పారు. ఉన్నంతలో రైతులకు ఎక్కువ ప్రయోజనం కలిగిందని తెలిపారు. 2022-23లో ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు జరిగిన పంటల బీమా పథకం వలన రైతులకు కేవలం రూ. 1100 కోట్లు మాత్రమే బీమా పరిహారం వచ్చిందని, ఈ అనుభవం దృష్ట్యా పంటల బీమాలో ఇన్సూరెన్స్ కంపెనీల ప్రమేయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వత్తిడికి లొంగి పంటల బీమా పథకంలో ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలను అనుమతించ వద్దని వారు కోరారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా పాలసీ ఇన్సూరెన్స్ కంపెనీల లాభాల కోసమే తప్ప రైతుల ప్రయోజనం కోసం కాదన్నారు. కావున ప్రధాన మంత్రి ఫసల్ బీమా అమలు నిలిపివేయాలన్నారు. 2022-23 సంవత్సరంలో నష్ట పోయిన పంటలకు పంట బీమా అమలు కాని రైతులందరికీ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు టి.రామచంద్రుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత

- అస్తవ్యస్తంగా పరిపాలన
- పనులు కాక ఇబ్బందుల్లో ప్రజలు, రైతులు, విద్యార్థులు



బండి ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూరులోని తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరతతో పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. మండలంలో 15 రెవెన్యూ గ్రామాలు, 20 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇంతటి పెద్ద మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉండడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్లతోనే పరిపాలన సాగిస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో ఇద్దరు రెవిన్యూ, ఇద్దరూ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు పని చేయాల్సి ఉంది. ఇంతవరకు సిబ్బందిని నియమించకపోవడం గమనార్హం. కొన్ని రోజుల క్రితం ఒక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను నియమిస్తే అతని పని విధానం సరిగా లేక జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపినట్లు సమాచారం. మండలంలోని ప్రజలు ప్రతినిత్యం తమ భూముల మ్యుటేషన్ కోసం కుల, ఆదాయ సర్టిఫికెట్లు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు తదితర అవసరాల కోసం కార్యాలయానికి వస్తుంటారు. సరైన సిబ్బంది లేకపోవడంతో సర్టిఫికెట్ల జారీలో జాప్యం జరుగుతోంది. తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్‌లపై పని భారం, ఒత్తిడి పెరుగుతున్నా వారు విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ బండి ఆత్మకూర్ మండల తహశీల్దార్ కార్యాలయంపై ప్రత్యేక దృష్టి సారించి పరిపాలన వ్యవహారాలను పరిశీలించి ప్రజల నుండి వచ్చే అర్జీలను, అభ్యర్థనలను ఎలా పరిష్కరిస్తున్నారనే దృష్టి పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సిబ్బంది కొరతతో పాలన కుంటుపడింది



తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరతతో పాలన కుంటు పడుతోంది. ప్రజలకు సేవలు అందాల్సిన సేవలు అందడం లేదు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ సిబ్బంది నియమించాలి.

డి.రత్నమయ్య, సిపిఎం మండల కార్యదర్శి.

సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు



తహశీల్దార్ కార్యాలయం చరిత్రలోనే సిబ్బంది కొరత ఎప్పుడూ చూడలేదు. ఈ సంవత్సరం మాత్రమే కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు లేకుండా కార్యాలయం నడుపుతున్నారు. ఈ పరిస్థితుల వల్ల మండల ప్రజలు, రైతులు, విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ధ్రువపత్రాలు, వ్యవసాయ భూములను ఆన్‌లైన్, పట్టాదార్ పాస్‌పుస్తకంకు మ్యుటేషన్ కార్యక్రమాలు నత్తనడకన సాగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సిబ్బందిని నియమించాలి.

- తెలుగు రామచంద్రుడు, సిపిఎం సీనియర్ నాయకుడు.

మిర్చి పంట దున్నివేత

- తెగుళ్లతో పూర్తిగా పడిపోయిన పచ్చి మిర్చి దిగుబడి
- భారీగా నష్టపోయిన రైతులు

ప్రజాశక్తి - రుద్రవరం

వాతావరణ మార్పులు, వర్షాలు సక్రమంగా కురవకపోవడం, వైరస్, బింగితెగులు కారణంగా రైతులు సాగు చేసిన పచ్చిమిర్చి పంట దిగుబడులు పూర్తిగా పడిపోయాయి. దీంతో దిక్కుతోచని రైతులు మిర్చి పంటలను తొలగిస్తున్నారు. రుద్రవరం మండలంలోని రెడ్డిపల్లి, ఆర్.నాగుల వరం, తువ్వపల్లి, తిప్పారెడ్డి పల్లె, నరసాపురం, ఆలమూరు, ముత్తలూరు, టి.లింగందిన్నె, రుద్రవరం తదితర గ్రామాల్లో మే, జూన్ మాసంలో దాదాపు 2 వేల ఎకరాలపైగా పచ్చిమిర్చి పంటను రైతులు సాగు చేశారు. ఎకరానికి దాదాపు రూ.లక్ష దాకా పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేశారు. పంట సాగు చేసి ఐదు నెలలవుతున్నా చెట్టు వైరస్, బింగి తెగులు కారణంగా దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. పెట్టిన పెట్టుబడులు ఒక్క పైసా కూడా రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవడానికి పచ్చిమిర్చి పంటలను ట్రాక్టర్ ద్వారా తొలగిస్తున్నారు.

ఆర్ నాగులవరం గ్రామ సమీపంలో ట్రాక్టర్ ద్వారా పచ్చిమిర్చి పంటను తొలగిస్తున్న రైతు



చవితి వేడుకలకు పటిష్ట చర్యలు : ఎస్‌పి

- జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేడు సోమవారం వినాయక చవితి పండుగను ప్రజలు భక్తి భావం, సామరస్యంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. వినాయక మండపాల ఏర్పాట్లలో కమిటీ వారు నిబంధనలు తప్పకుండా ఆచరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక చవితి రోజు నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ సూచించే సూచనలు, నిబంధనలు, పాటిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తావులేకుండా సంతోషకరమైన వాతావరణంలో వినాయక చవితి పండుగను ప్రజలు జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో వినాయక చవితి మండపాల ఏర్పాట్లలో ఉత్సవ కమిటీ, పోలీసు సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎక్కడైనా ఏవైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు, డయల్ 100, 112లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.



21వ ఉప కాలువకు గండి వృథాగా పారుతున్న సాగు నీరు

21వ ఉప కాల్వకు గండి

- సాగునీరు వృథా

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం సమీపంలోని గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో తెలుగు గంగ కాల్వ 21వ ఉపకాల్వకు ఆదివారం గండి పడింది. దీంతో సాగు నీరంతా వృథాగా పోతోంది. రెండు నెలల క్రితం తెలుగు గంగ 20, 21, 22, 23, 24వ ఉప కాలువలకు మరమ్మత్తు పనులను కాంట్రాక్టర్లతో చేయించారు. అయితే పనులు నాసిరకంగా చేయడంతో 21వ ఉప కాల్వ దగ్గర గండి పడింది. దీంతో సాగునీరు వృథాగా పారుతుంది. వర్షాలు సక్రమంగా కురువకపోయిన తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా అధికారులు రైతులు ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలను కాపాడటానికి నీరు విడుదల చేశారు. అయితే ఉపకాల్వలో పనులు నాసిరకం చేపట్టడంతో అక్కడక్కడ గండిపడి సాగునీరు వృథాగా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే 21వ ఉప కాలవకు పడిన గండిని పూడ్చి వేయించాలని రైతులు కోరుతున్నారు.

సుబ్బారాయుడు స్వామి సన్నిధిలో తెలంగాణ జడ్జిలు

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీ కొత్తూరు సుబ్బారాయుడు స్వామి వారిని తెలంగాణ జడ్జిలు ఆదివారం దర్శించుకున్నారు. మహబూబ్ నగర్ సివిల్ జడ్జి హరికుమార్, గద్వాల సివిల్ జడ్జి చైతన్య కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థాన అర్చకులు నారాయణ స్వామి ఆశీస్సులు పొందారు. వీరికి దేవస్థాన సిబ్బంది సుబ్బారెడ్డి స్వామి వారి శేష వస్త్రాలు అందించారు.



జడ్జి దంపతులకు స్వామి వారి శేషవస్త్రాలను అందజేస్తున్న దృశ్యం

మతోన్మాదం నుండి దేశాన్ని రక్షించుకుందాం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి

మతోన్మాదం నుండి దేశాన్ని రక్షించుకునేందుకు ముందుకు సాగాలని, మతోన్మాద పార్టీలతో జత కట్టిన పార్టీల పట్ల ప్రజలను జాగృతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నంద్యాలలో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ సంఘ్ పరివార్ శక్తులు మతోన్మాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు ముమ్మరం చేశాయని అన్నారు. మోడీ సర్కార్ ప్రతిష్ట రోజు రోజుకు దెబ్బతింటున్నందున, దాన్ని అధిగమించేందుకు రోజుకొక కొత్త అంశాన్ని చర్చల్లోకి తెస్తూ తద్వారా ప్రజల దృష్టిని మళ్ళించాలని చూస్తు పబ్బం గడుపుకోవాలని చూస్తుందన్నారు. బిజెపి పట్ల వైసిపి, టిడిపిల వైఖరిలో మార్పు లేకపోగా మరింత సన్నిహితమయ్యే ప్రయత్నాలే కొనసాగుతున్నాయని అన్నారు. జనసేన ఎన్డీయే కూటమిలో భాగస్వామిగా ఉందని, బిజెపిని బలపర్చే విషయంలో ఈ మూడు పార్టీల మధ్య పెద్దగా తేడా లేదన్నారు. వైసిపి ప్రభుత్వం కేంద్రంలోని నియంతృత్వ పాలనను వ్యతిరేకించకపోగా రాష్ట్రంలో కూడా అదే విధానాలను కొనసాగిస్తూ అభివృద్ధిని మరిచిందన్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ పూర్తికావస్తున్నా లోటు వర్షపాతం వల్ల 14 జిల్లాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రాష్ట్రంలో సాధారణ సాగు 85.97 లక్షల ఎకరాలు కాగా ఆగష్టు నాటికి 47.90 లక్షల ఎకరాల్లోనే పంటలు వేశారని, దాదాపు 38 లక్షల ఎకరాల్లో సాగు కాలేదన్నారు. అనేక ప్రాంతాల్లో వర్షాభావం మూలంగా బోరుబావుల్లో నీటి మట్టాలు పడిపోయి పని చేయక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. దెబ్బతిన్న పంటలకు కేంద్ర ప్రభుత్వ పంటల భీమా పథకం ఏ రకంగా కూడా ఉపయోగపడడం లేదన్నారు. విద్యుత్ కోత, విద్యుత్ ఛార్జీలు భారీగా పెరగడం వల్ల ఫెర్రె ఎల్లాయిస్, స్పిన్నింగ్ మిల్లులతో సహా చిన్న మధ్యతరహా పరిశ్రమలు మూత వేసుకునే స్థితి వచ్చిందని పేర్కొన్నారు. చిన్న వృత్తిదారులు, అసంఘటిత కార్మికుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా ద్రవ్యోల్బణం రేటు పట్టణాల్లో 10 శాతం, గ్రామాల్లో 11 శాతానికి పైగా చేరిందన్నారు. మూడు నెలలుగా రేషన్ షాపుల్లో కందిపప్పు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజా సంఘాలు, కార్మికులు, ప్రజలపైన నిర్బంధాలను కొనసాగించి తమ డొల్లతనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిపిఎం శ్రేణులను సన్నద్ధం చేయాలన్నారు. అక్టోబర్, నవంబర్ మాసాల్లో జరిగే రాజకీయ జాతాలు, సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, ఏ.నాగరాజు, పట్టణ, మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలపై అణచివేత ధోరణి

- జగన్ ప్రభుత్వంలో నిరంకుశ విధానాలు - రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఉద్యమ నేతలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అణచివేత ధోరణిని అవలంభిస్తున్నారని రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం నంద్యాలలో సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమవేశం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జగన్ ప్రభుత్వం నిరంకుశ విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి 72 ఏళ్ల వయసున్న చంద్రబాబును అక్రమంగా బలవంతంగా అరెస్టు చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. అధికార పార్టీ అక్రమాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డిని హత్య చేసిన కేసులో సిబిఐ అరెస్టు చేసేందుకు రాగా అవినాష్ రెడ్డి కర్నూలులో మూడు రోజులపాటు వారిని అడ్డుకున్నారని, అధికార పార్టీకి ఒక రీతిగా, ప్రతిపక్షానికి ఒక రీతిగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకతీతంగా ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో మహిళలు ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా జగన్ మేల్కొని చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి సీనియర్ నాయకులు, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ ఎవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా సామాన్యుల నుండి మేధావుల వరకు గళం విప్పి నినదిస్తున్నారని, జగన్‌కు మాత్రం దున్నపోతు మీద వాన పడ్డ చందంగా మారిందని ఎద్దేవా చేశారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎఫ్ఐఆర్‌లో పేరు కూడా లేకుండా అర్ధరాత్రి సిఐడి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ ప్రతిపక్షాలను ఇరుకున పెట్టేందుకే జగన్ ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తుందని, విజయవాడలో శాంతియుతంగా ధర్నా చేస్తామంటే అరెస్టులు, ఎక్కడికక్కడ నిర్బంధాలు చేస్తుందని, ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతలయ్య, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక అధ్యక్షులు అబూలైస్, సిపిఎం నాయకులు నాగరాజు, నరసింహ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, జనసేన నాయకులు చందు, సురేష్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు రాంబాబు, రైతు సంఘం నాయకులు నారాయణ, విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నాయకులు రామాంజనేయులు



మాట్లాడుతున్న నాయకులు

ఆటో కార్మికులపై వేధింపులు మానుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : ఆటో కార్మికులపై పోలీసుల వేధింపులు మానుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ, వ్యకాస జిల్లా నాయకులు పి.పక్కీర్ సాహెబ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక భరత్ కాంప్లెక్స్‌లో అప్పి ఆటో కార్మికుల సమావేశం అయ్యన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక బతుకుతెరువు కోసం ప్రైవేటు ఫైనాన్స్‌లో ఆటోలు తెచ్చుకొని కుటుంబాలని పోషించుకుంటున్నారని తెలిపారు. పోలీసులు ఓవర్ లోడ్ పేరుతో వేధింపులకు గురి చేస్తూ వేలకు వేలు ఫైన్లు వేస్తూ ఆటో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. లైసెన్స్ కలిగిన ఆటో కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ 10,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫైనాన్సర్ల వేధింపులు ఆపాలని, వడ్డీ మాఫీ చేయాలన్నారు. ఆటో కార్మికులపై వేధింపులు మానుకోకపోతే భవిష్యత్తు ఆటో కార్మికుల ఐక్య కార్యచరణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీరయ్య, వెంకట్ రెడ్డి, జమాల్, శివుడు గౌడు, మున్నా, చిన్న స్వామి, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : రుద్రవరం మండలం టి.లింగందిన్నె గ్రామానికి చెందిన కురువ వెంకట రమణయ్య, బైసాని సుబ్బారావు, కురువ వెంకట కృష్ణుడు,కురువ వెంకటేశ్వర్లు, కురువ పెద్ద నరసింహులు, గొడుగు లింగయ్య, గొడుగు నడిపి లింగయ్య, బోయ రంగయ్య, జీడి ఓబులేసులకు చెందిన 10 కుటుంబాలు ఆదివారం టిడిపిని వీడి వైసిపిలో చేరారు. ఆళ్లగడ్డ పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో వారు చేరారు. వారికి వైసిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తమను నమ్మి పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైసిపిలో చేరుతున్న టిడిపి నాయకులు

ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ప్రజాశక్తి - నందికొట్కూరు : వినాయక చవితి పండగ సందర్భంగా నందికొట్కూరు పట్టణంలో ఆవుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను నిర్వాహకులు చలపతి రావు, భీమిశెట్టి మురళి, రంగస్వామి, సగినేల అచ్చన్న, గ్రంధి కృష్ణమూర్తిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది దాదాపు 1300 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసేందుకు సిద్ధం చేసినట్లు తెలిపారు. మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.

ఐటి ఉద్యోగ మహిళ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- ఎపి రజక సంఘం డిమాండ్

ప్రజాశక్తి - కోవెలకుంట్ల : చంద్రబాబు అరెస్టుకు, రజక కులానికి సంబంధం ఏమిటని, చాకలి, చాకలి వెధవలంటూ కులాన్ని కించపరుస్తూ ధూషించిన బెంగళూరులో ఐటి ఉద్యోగ మహిళ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఏపి రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలవకొండ మద్దిలేటి డిమాండ్ చేశారు. ఆదివారం కోవెలకుంట్లలో నిర్వహించిన రజక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటి ఉద్యోగ మహిళ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నియోజకవర్గ నాయకులు బాలతిమ్మయ్య, ఎం.చిన్నభూషనం, సభ్యులు బాలరాజు, పక్కీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత సమాజంలో అంతా కల్తీనే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ప్రస్తుత సమాజంలో అంతా కల్తీమయం అయిందని ఆళ్లగడ్డకు చెందిన ప్రముఖ చిత్రకారుడు, వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు విజయ్ తెలిపారు. వినాయక చవితి సందర్భంగా కల్తీమయంపై ఒక చిత్రాన్ని గీశారు. పండుగ దినాల్లో కల్తీకి మరింత వెసులుబాటుగా ఉంటుందని కల్తీ రాయుళ్ల భావిస్తుంటారని చిత్రకారుడు అభిప్రాయపడ్డారు. కనీసం వినాయక చవితి పండగ రోజు అయినా కల్తీ లేకుండా వేడుక జరుపుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి - నంద్యాల

జిల్లా కలెక్టర్ చేతుల మీద ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డు గ్రహీతలకు ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సమాజంలో అత్యున్నత స్థానాన్ని, స్వేచ్ఛను ఇవ్వడం ద్వారా విద్యార్థులు మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని మంచి సమాజ స్థాపనకు దోహదపడతారని తెలిపారు. క్లబ్ పిడిజి శ్రీరామ్ మూర్తి, చెన్నపురెడ్డి, రామలింగారెడ్డి మాట్లాడారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులైన మధుసూదన్ రాజు, సి.ప్రసాద్, మెర్సీ మేరీ, పోతులూరు, రమాదేవి, పద్మావతి, వెంకటసుబ్బారెడ్డి, ఆదినారాయణలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ సుధా ప్రసాద్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలోని రోటరీ భవనంలో ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లును రోటరీ క్లబ్ అధ్యక్షుడు పేరూరు విజయ్ కుమార్, కార్యదర్శి రామకష్టారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త టిఎంసీ వేణుగోపాల్, సీనియర్ న్యాయవాది శ్రీనాథ్ రెడ్డిలు ఉపాధ్యాయునిగా ఆయన సేవలు తదితర అంశాలను ప్రసంగించారు. అనంతరం వెంకటేశ్వర్లు దంపతులను ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష , కార్యదర్శి శ్రీలక్ష్మి, ఉమాదేవి తదితరులు సన్మానించారు. ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి, బాలిరెడ్డి , సుబ్బారెడ్డి , శంకర్ రెడ్డి, దస్తగిరి రెడ్డి, దేవి శెట్టి హరీష్ బాబు, మా టీవీ ప్రసాద్, రత్నరాజు, రామయ్య, బైసాని రవి తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవ స్వామి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం మధుసూదన్ రావును ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. జూనియర్ లెక్చరర్ రామాంజనేయులు, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కే సత్య ప్రకాష్ మాట్లాడారు. ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి.లింగమయ్య, ఏపీటీఎఫ్ 257 జిల్లా కార్యదర్శి హరినాథ్ గౌడ్, మండల అధ్యక్షులు జె. వెంకట కృష్ణుడు,ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం బి.రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పోరాట యోధుడు పెరియార్ రామస్వామి

ప్రజాశక్తి - నంద్యాల

మనువాదానికి వ్యతిరేకంగా జీవితకాలం పోరాడిన సామాజిక ఉద్యమకారుడు పెరియార్ ఇ.వి.రామ స్వామి అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. ఆదివారం నంద్యాలలోని మహిళా ఐక్య వేదిక కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు ముడియం సునీత ఆధ్వర్యంలో పెరియార్ రామస్వామి 144వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కటికె భాను, జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, కొమ్ము పెద్దక్క, సరోజ, గుండెపోగుల ప్రభావతి, షేకూన్ బీ, వడ్డే వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి : వ్యకాసం

ప్రజాశక్తి - బేతంచర్ల

వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రోజు కూలి రూ. 600 ఇచ్చి, సుదూర ప్రాంతాలకు వలసలు పోకుండా ఆదుకోవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.శివనాగరాణి డిమాండ్ చేశారు. ఆదివారం బేతంచర్ల పట్టణంలోని రిజిస్టర్ ఆఫీస్ దగ్గరలోని ఏరియాలలో ఉన్న వ్యవసాయ కార్మికులతో సంఘం పట్టణ కార్యదర్శి ఎన్.హైమావతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాల వృత్తిదారులను, రైతులను, వ్యవసాయ కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. రెక్కాడితే గానీ డొక్కనిండని కష్టజీవుల కుటుంబాలు గడవటానికి రోజు వేతనం కనీసం రూ. 600 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా ఇంతవరకు అమలు చేయకలేక పోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు న్యాయ స్థానాలంటే లెక్కలేదన్నారు. బేతంచర్ల నగర పంచాయతీ కావడంతో వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనులు లేక పిల్లా పాపలతో సుదూర ప్రాంతాలకు వలసలు పోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఆమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టం అమలు కోసం వ్యవసాయ కార్మికులంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వ్యకాసం పట్టణ కమిటీ సభ్యురాలు దూదేకుల దస్తగిరమ్మ, కె.సుభద్రమ్మ, కె.మద్దమ్మ, పి.లక్ష్మీదేవి, డి.వన్నూరమ్మ, హసీనా, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యకాసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.శివనాగరాణి



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పాణ్యంలో అన్ని రైళ్లు ఆపాలి

- నంద్యాల ఎంపీకి వైసిపి మండలాధ్యక్షుడు వినతి

ప్రజాశక్తి - పాణ్యం : పాణ్యం రైల్వే స్టేషన్లో అన్ని రైళ్లు ఆగేలా చూడాలని వైసిపి మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డికి ఆదివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి 7 గంటల తరువాత ఆర్టీసి బస్‌లన్నీ హైవే పైనే వెళుతున్నాయని, దీనివల్ల మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని, అన్ని రకాల సర్వీసులు డైవర్షన్ రోడ్ గుండా కింద వెళ్లేలా అధికారులకు సూచించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు కరుణాకర్ రెడ్డి తెలిపారు.అదే విధంగా ఎంపీ నిధుల నుండి చావిడి నుండి హిందు శ్మశాన వాటిక వరకు సిసి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మ నంద రెడ్డి సహకారంతో పాణ్యం మండల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు చందమామ బాబు, జాకీర్ హుస్సేన్, ఎల్ల గౌడ్, శ్రీనివాస రెడ్డి, చాంద్ బాష తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో యువత ముందుండాలి

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

సమాజ సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు వాలీబాల్ క్రీడకి సంబంధించిన కిట్లని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వల్ల మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత క్రీడాకారులకు సరైన అవకాశాలు లేవన్నారు. క్రీడలకు సంబంధించి ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి క్రీడాకారులకు అవకాశాలు కల్పించాలన్నారు. తాను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు ఆత్మకూర్ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్‌లో సెంట్రల్ జోన్ క్రీడలను ఏర్పాటు చేశానని తెలిపారు. రానున్న రోజుల్లో తమ ప్రభుత్వం వస్తే క్రీడాకారులకు మంచి అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో తెలుగుయువత శ్రీశైలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పస్పిల్ మున్నా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కలిముల్లా, సీనియర్ నాయకులు రామకృష్ణ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



వాలీబాల్ కిట్లను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

80 శాతం రాయితీపై విత్తనాలు

- బీడు భూమి, పంట దెబ్బతిన్న రైతులు అర్హులు
- జిల్లా వ్యవసాయ అధికారి టి. మోహన్ రావు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ ఏడాది ఖరీఫ్‌లో ఇప్పటి వరకు పంటలు వేయని, బీడు భూములు ఉన్న రైతులకు, పంటలు దెబ్బతిని నష్టపోయిన వారికి 80 శాతం రాయితీపై విత్తనాలు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి టి. మోహన్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆకస్మికత విత్తన పథకం ఖరీఫ్-2023 గాను నంద్యాల జిల్లాకు సంబంధించి మినుములు (పియు-31) 425 క్వింటాళ్ళు, ఉలువలు 75, కంది (ఎల్ఆర్‌జి-52) 87, కొర్ర 67, జొన్న 886, మొక్కజొన్న 177, సజ్జ 4, పొద్దుతిరుగుడు 12 క్వింటాళ్ల విత్తనాలు 80 శాతం రాయితీపై అర్హులైన రైతులకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విత్తనాలు పంపిణీ చేసే ముందు రైతు పొలమును గ్రామీణ రెవిన్యూ అధికారి, రైతు భరోసా కేంద్రం నందు విధి నిర్వహణలో ఉన్న అధికారి పర్యవేక్షించి బీడు భూమి, లేదా పంట దెబ్బతిన్న రైతులుగా ధ్రువీకరించాలని తెలిపారు. పంట విత్తు రైతు సొంత పొలం కలవారు గానీ, కౌలుదారుడైనా అర్హులవుతారని పేర్కొన్నారు. ఖరీఫ్-2023లో పంట వేయకుండా మిగులు భూమి, పంట నష్టం వాటిల్లిన రైతులను గుర్తించాలని, వారి జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం రైతు భరోసా కేంద్రాలల్లో మూడు రోజులు ఉంచాలని తెలిపారు. తదుపరి పారదర్శకమైన పద్ధతిని పాటించి నాలుగవ రోజు నుండి 80 శాతం సబ్సిడీపై విత్తనాలను స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఆర్‌బికెలలో పంపిణీ ప్రారంభించాలని తెలిపారు. విత్తన పంపిణీ సమయంలో మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ సహాయ సంచాలకులు ర్యాండమ్‌గా పరిశీలించాలన్నారు. అర్హులైన రైతుకు రెండు హెక్టార్లకు తగు విత్తనాలను గ్రామీణ అధికారులు రైతు ద్వారా పంట ధ్రువీకరణ పత్రం తీసుకొని మంజూరు చేయాలన్నారు. విత్తన సరఫరాదారుల ద్వారా చేరు విత్తనంలో ఎటువంటి లోపాలు ఉన్నా తక్షణమే గ్రామ సిబ్బంది మండల వ్యవసాయ అధికారికి తెలియజేస్తే వారు వ్యవసాయ సహాయ సంచాలకుల ద్వారా జిల్లా వ్యవసాయ అధికారికి సిఫారసు చేయాలన్నారు. విత్తన పంపిణీ ప్రజా ప్రతినిధులు, గ్రామ రైతులు, పత్రిక విలేకరులు సమక్షంలో చేసి పూర్తిస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.

అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలి

- ప్రజలు టిడిపికి మద్దతు ఇవ్వాలి : భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : చంద్రబాబుపై వైసిపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెనక్కు తీసుకోవాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడారు. ప్రజలు జగన్‌మోహన్ రెడ్డి రాజన్న రాజ్యం తెస్తారని నమ్మి గద్దెనెక్కిస్తే రాక్షస పాలన చేస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి కక్షపూరితమైన విధానాలతో ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. ప్రజల భవిష్యత్తు కోసం టిడిపి కష్టపడుతోందని, ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఏనాడు రాని నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణిలు బయటకు వచ్చి చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని చెప్పారన్నారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని నారా బ్రాహ్మిని చెప్పారన్నారు. చంద్రబాబు బయటకు రాకపోతే వైసిపి ఎమ్మెల్యేలను, మంత్రులను అష్టదిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఆళ్లగడ్డకు ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా 100 కోట్ల నిధులు మంజూరు చేశారని, ఆయన వచ్చి పోయి దాదాపు సంవత్సరం కావస్తున్నా ఆ నిధులు ఇంకా మంజూరు కాలేదని ఎద్దేవా చేశారు. గడపగడపకు వెళ్ళిన ఎమ్మెల్యేను ప్రజలు నిలదీస్తున్నారని పేర్కొన్నారు.

నివాసితులకే యజమాని హక్కు కల్పించాలి

- అఖిల పక్షాల నేతలు డిమాండ్

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైలం మండలం సుండిపెంటలో జరుగుతున్న సర్వేల అనంతరం కాలనీలో గృహాల్లో ప్రస్తుతం నివాసం ఉంటున్న వారికే యజమాని హక్కులు కల్పించాలని అఖిలపక్షాల నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం స్వామి రెడ్డి భవన్‌లో అఖిలపక్షాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్, బిజెపి, వైసిపి, టిడిపి, సిపిఐ, ఎఐటియుసి, ముస్లిం మైనారిటీ, ఎన్జీవోస్, మర్చంట్ అసోసియేషన్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్, డ్రైవర్స్ అసోసియేషన్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. సుండిపెంట గ్రామపంచాయతీ అయినందున ప్రస్తుత నివాసితులకు ఉచితంగా యాజమాన్యపు హక్కులు కల్పించాలని, ఆ మేరకు స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని కలిసి విన్నవించాలని తీర్మానించినట్లు తెలిపారు. అనంతరం సమస్య పరిష్కార నిమిత్తం కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా నాగిరెడ్డి, గుండయ్య యాదవ్, దాసరి మల్లికార్జున, జంకె రామ సుబ్బారెడ్డి, ఆశీర్వాదంలను స్టీరింగ్ కమిటీగా, ప్రతి రాజకీయ పార్టీ, అసోసియేషన్స్, యూనియన్ నుండి ఒక్కొక్కరిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం జెన్కో గెస్ట్ హౌస్‌లో ఉన్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని వారు కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ హౌస్ హోల్డ్ సర్వే పూర్తయిన తర్వాత ఆలోచించి అందరికీ న్యాయం జరిగేలా చేద్దామన్నారు. అవసరమయితే కలెక్టర్ ద్వారా గ్రామసభ నిర్వహించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. అఖిలపక్షాల వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాగిరెడ్డి, ఓబులయ్య, పులిరాజు, అన్వర్ భాష, బి.లక్ష్మయ్య, ఆశీర్వాదం, మల్లికార్జున, గుండయ్య యాదవ్, దాసరి మల్లికార్జున, మధు, సత్య మల్లికార్జున, జావీద్, రాజేందర్, రిటైర్డ్ సంఘం మద్దిలేటి, కత్తుల కోటేశ్వరరావు, సత్తిబాబు, జంక రామసుబ్బారెడ్డి, ఉమన్న తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్షాల నాయకులు

దేశెట్టి శ్రీనివాసులుకు బంగారు నంది అవార్డు ప్రదానం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ హైదరాబాదు వారు నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో నందికొట్కూరు పట్టణానికి చెందిన దేశెట్టి శ్రీనివాసులు గీసిన గౌతమ బుద్ధుడు చిత్రానికి బంగారు నంది అవార్డు లభించింది. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రముఖ కమెడియన్ రఘు, వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ విఆర్ శ్రీనివాసరాజు చేతుల మీదుగా బంగారు నంది అవార్డును దేశెట్టి శ్రీనివాసులు అందుకున్నారు. ఈ అవార్డు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో కూడా తనకు 40 వరకు అవార్డులు వచ్చాయని,తన దగ్గర చిత్రలేఖం నేర్చుకున్న చిన్నారులకు దాదాపుగా 300 గోల్డ్ మెడల్ , సిల్వర్ మెడల్స్ వచ్చాయని దేశెట్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్, తెలంగాణ ఐటిడిసి చైర్మన్ సముద్రాల వేణుగోపాల చారి, విజయలక్ష్మి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ లతా శోభా రెడ్డి తదితరులు



బంగారు నంది అవార్డు అందుకుంటున్న దేశెట్టి శ్రీనివాసులు

అర్హులందరికీ ఇంటి స్థలాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాగలమర్రి

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చి సొంత ఇంటి కల నిజం చేస్తామని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రరెడ్డి హామీనిచ్చారు. చాగలమర్రి మండలంలోని ముత్యాలపాడు, తోడేండ్లపల్లె గ్రామ పంచాయతీల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి అయిన సందర్భంగా ఆదివారం ముత్యాలపాడు గ్రామ సచివాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యలన్నీ పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ముత్యాలపాడు గ్రామంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని చాలామంది అడిగారని, తక్షణమే అర్హులను గుర్తించి జాబితాను సిద్ధం చేయాలని డిప్యూటీ తహసిల్దార్ విజయకుమార్‌కు సూచించారు. అసెంబ్లీ సమావేశాలు పూర్తి కాగానే అర్హులకు ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేస్తామని హామీనిచ్చారు. పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యేలు పర్యటించిన ప్రతి గ్రామ సచివాలయానికి ప్రభుత్వం రూ. 20 లక్షలు అభివృద్ధి పనులకు మంజూరు చేస్తుందన్నారు. ఆ ప్రకారం ముత్యాలపాడు, తోడేండ్లపల్లె గ్రామ సచివాలయాలకు రూ. 40 లక్షలు వస్తాయన్నారు. ఈ నిధులతో సిమెంట్ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపడతామన్నారు. విద్యుత్ స్తంభాలు వేసేందుకు నివేదికలు సిద్ధం చేయాలని మండల విద్యుత్ అధికారి ముల్లా షాజహాన్‌ను ఆదేశించారు. అంతకుముందు ఎమ్మెల్యే గంగుల నాని ముత్యాలపాడు గ్రామానికి చేరుకోగానే మండల అధ్యక్షుడు వీరభద్రుడు, జిల్లా సచివాలయాల జెసిఎస్ కోఆర్డినేటర్, వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, సాగునీటి సంఘ అధ్యక్షుడు శేషు రమేష్ , సర్పంచులు గోవిందయ్య, శంకరి భాయ్, ఎంపీటీసీ వెంకటరాముడు, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపిడిఒ మహబూబ్ దౌల, ఈవోఆర్‌డి సుదర్శన్ రావు, ఏఈలు కొండారెడ్డి, షఫీ ఉల్లా, ఏవో రంగ నేతాజీ, గ్రామ సచివాలయ కార్యదర్శి దాస్, వీఆర్వో ప్రసాద్ రెడ్డి, సచివాలయాల సిబ్బంది, వైసిపి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు వెంకటరమణ, నాయకులు చాంద్ బాషా, పవన్ కుమార్ గౌడ్, రెహమాన్, సుబ్బరాయుడు, దస్తగిరి, లూకా, లక్ష్మణ నాయక్, గుర్రప్ప, ప్రసాద్, రంగయ్య, అంకల్ రెడ్డి, ముల్లా ఖాదర్బాషా, అబ్దుల్లా, చిన్న బోధనం నాయకులు యమ ఓబుల్ రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల నాని

కక్ష సాధింపుతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాంటి అక్రమాలకు, అవినీతికి పాల్పడకపోయినా సిఎం జగన్మోహన్ రెడ్డి కక్షసాదింపు చర్యతోనే అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా బాబుకి తోడుగా మేము సైతం అంటూ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 5వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో టిడిపి ఆళ్లగడ్డ తాలూకా యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవరామ్, సిరివెళ్ల మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, ఉయ్యాలవాడ మండల కన్వీనర్ కూడాల నారాయణరెడ్డి, కొత్తపల్లి సురేంద్ర చౌదరి తదితరులు కూర్చున్నారు. వీరికి యువత మద్దతు ప్రకటించారు. **బనగానపల్లె :** అక్రమ అరెస్టులతో టిడిపి విజయాన్ని ఆపలేరని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయ సమీపంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్ష 5వ రోజు మాజీ ఎమ్మెల్యే నిర్వహించారు. సాయంత్రం మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డికి ఆయన సతీమణి బిసి ఇందిరా నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. అలాగే జనసేన నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి దీక్షలకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంబాల రామకృష్ణారెడ్డి, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణానాయక్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, టిడిపి మండల అధ్యక్షులు పివి కుమార్ రెడ్డి, పాతపాడు, మిట్టపల్లె సర్పంచ్‌లు బెడదల మహేశ్వరరెడ్డి, తులసి రెడ్డి, పట్టణ ఉపసర్పంచి బురానుద్దీన్, పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు అన్వర్ సాహెబ్, టిప్ టాప్ కలాం, అల్తాఫ్ హుస్సేన్, బొబ్బల రామ మదిలేటిరెడ్డి, నందవరం వెంగన్న తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో 5వ రోజు రిలే నిరాహారదీక్షలు కొనసాగాయి. ఈ దీక్షల్లో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం ప్రజా మద్దతులో భాగంగా సంతకాల సేకరణ చేపట్టారు. అక్రమ అరెస్టుకు కారణాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిశీలకులు వక్కలగడ్డ మల్లికార్జున, నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరు రామ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్ :** చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో రెడ్డి సంఘ నాయకులు, రెడ్డి కులస్థులు మద్దతుగా పాల్గొన్నారు. సాయంత్రం భూమా బ్రహ్మానంద రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. నంద్యాల మండల కన్వీనర్ గురునాథ్ రెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ చంద్ర శేఖర్ రెడ్డి, రాంపల్లె రామిరెడ్డి, ముడియం కొండ రెడ్డి, బాలీశ్వర్ రెడ్డి, వెన్నపూస విశ్వేశ్వర రెడ్డి, జయసింహ రెడ్డి, తులసి రెడ్డి, మహేంద్ర రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, భాస్కర్ రెడ్డి, పెద్దకొట్టాల కొండా రెడ్డి, సదాశివ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, నారాయణ రెడ్డి,మహేశ్వర రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** నందికొట్కూరు పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద దీక్షలు చేపట్టారు. టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, అసెంబ్లీ ఇంచార్జ్ జయసూర్య, భాస్కర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. **పాణ్యం:** పాణ్యంలోని టిడిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇంఛార్జి గౌరు చరిత, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి చింతా సురేష్, కార్యకర్తలు ఉమ్మడిగా రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. టిడిపి నాయకులు లాయర్ బాబు, రమణ మూర్తి, ఇప్ప సుధాకర్, రంగ రమేష్, యల్లా సుబ్బయ్య, జనసేన నాయకులు జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



బనగానపల్లె : దీక్షల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి



నంద్యాల రూరల్ : పూలమాలవేసి రెడ్డి సామాజిక వర్గాన్ని ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి



ఆళ్లగడ్డ : దీక్షలో కూర్చున్న మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ తదితరులు



ఆత్మకూరు : దీక్షల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



పాణ్యం : మాట్లాడుతున్న నాయకులు